మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# భోజనం ఎలా ఉందమ్మా

**విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయి,**

**గిరిజన మినీ గురుకుల బాలికల పాఠశాల తనిఖీ**



గురుకులంలో వంట సామగ్రిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి



గురుకులంలో తనిఖీ చేస్తూ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** జడ్చర్లలోని గిరిజన మినీ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం తనిఖీ చేశారు. బాలికలు తల్లి,దండ్రులతో కలెక్టర్ మాట్లాడి భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఇంగ్లీష్ అక్షరమాల, పాఠ్యాంశాలు చదివించారు. గురుకుల పాఠశాల పరిసరాలను పరిశీలించారు. స్టోర్ రూం, కిచెన్‌ను పరిశీలించారు. మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు, బ్యాంకు అకౌంట్, తెరిపించడానికి, ఎస్‌బిఐ బ్యాంకు అధికారులను పిలిపించి, ఆదివారం రోజు అకౌంట్స్, కొరకు పిలిపించి విద్యార్థుల తల్లి దండ్రులకు వెసలు బాటు కల్పించి నందుకు గురుకుల పాఠశాల హెచ్‌ఎం గిరిజకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో రైతులకు రూ.372 కోట్ల భరోసా

- రాష్ట్ర ప్రభుత్వం రైతు కోసం పెట్టుబడి సాయం,
- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచ డానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోసా పథకం, రైతుల పంట పెట్టుబడులకు భరోసా ఇచ్చేలా వ్యవసాయ రంగాన్ని స్థిరీకరిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా పథకం, సుస్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి పునాది వేస్తోంది. రానున్న రోజుల్లో మరింత మంది రైతులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రైతు భరోసా కింద. ఆదివారం వరకు జిల్లాలో 2,89,015 మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ.372.215, కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఇచ్చి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్, నాయకులు

**దేవరకద్ర, జూన్ 22 ప్రభాతవార్త:** ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండలం, అప్పంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన చాకలి పద్మ, బోయ దాసమ్మ, ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య, చేతకాని మాజీ ఎమ్మెల్యే పాలనలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం దేవరకద్ర నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఈఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. అనంతరం అప్పంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, తదనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, అప్పంపల్లి మండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు నరేష్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాల సందర్శిస్తా..

- అవసరాలను గుర్తించి సమస్యలు పరిష్కరిస్తా
- నాణ్యమైన విద్యను అందించడమే కర్తవ్యం
- కాంపిటీటివ్ స్పిరిట్‌తో ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలి
- మన పిల్లల కోసం ముఖ్యమంత్రి పైన ఒత్తిడి తెచ్చి ఐఐఐటి కళాశాలను తెచ్చాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పీఆర్టీయు తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పదవతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానోత్సవం మహబూబ్ నగర్ పట్టణంలోని ఓం కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని తలంపుతో వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. గతంలో డిగ్రీ పాఠ్యాంశాలుగా ఉన్న సిలబస్ ఇప్పుడు పదవ తరగతి పాఠ్యాంశాలలో ఉందని, కష్టతరమైన క్లిష్టమైన పాఠ్యాంశాలు పిల్లలకు నేర్పించాలంటే ఉపాధ్యాయులు కూడా కొత్త టెక్నాలజీ ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, గత విద్యా సంవత్సరం మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 43 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ బోర్డులలో కంటెంట్ ఫీడ్ చేయడం జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా 2డి,3డి యానిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. తరగతి గదిలోని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రచించాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించినప్పుడే మీ వృత్తికి మీరు న్యాయం చేసినట్లు అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో తక్కువ ఫలితాలు సాధించే పాఠశాలల వివరాలు సేకరించి, కారణాలు తెలుసుకోవాలని, ఎక్కడ లోపం జరుగుతుంది? విద్యార్థులదా? ఉపాధ్యాయులదా? లేక పరిస్థితులా ? అని వీటిపైన దీర్ఘంగా ఆలోచించాలని, పీఆర్టీయు తెలంగాణ రాష్ట్రం నాయకులకు సూచించారు. కాంపిటీటివ్ స్పిరిట్‌తో ఉపాధ్యాయులు ఆలోచన చేసి పనిచేయాలని, విద్యార్థుల పైన, పాఠశాలల పైన నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. మళ్ళీ విద్యా యాత్ర ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మన పిల్లల కోసం ముఖ్యమంత్రి పైన ఒత్తిడి తెచ్చి ఐఐఐటి కళాశాలను మన మహబూబ్‌నగర్ కు తెచ్చుకున్నామని, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఐఐఐటి కళాశాల కాన్సెప్ట్‌తో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి పాఠశాలను సందర్శిస్తానని, పాఠశాలలో ఏమేమి కావాలి అని రాసుకుని, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తానని, తనతో స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రిజిస్టర్ ఏర్పాటు చేసి మెయింటైన్ చేస్తానన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని, ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శలు చేసినా సద్విమర్శలుగా స్వీకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పింగిలి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్సీ, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, జిల్లా పిఆర్టీయు అధ్యక్షులు మధన్ మోహన్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపనోళ్ళ సుధాకర్ రెడ్డి, గట్ట వెంకట్ రెడ్డి, పిఆర్టీయు రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువకు సాగునీరు విడుదల



అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ దగ్గర పూజలు నిర్వహించి సాగునీరు విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు, కాంగ్రెస్ నాయకులు

**అమరచింత జూన్ 22,ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ సాగునీరు ఆదివారం జూరాల ప్రాజెక్టు అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీని వాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ ప్రత్యేక పూజలు నిర్వహించి జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ రైతులకు సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కలిసి డిసిసి జిల్లా కార్యద ర్శి, అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు రైతులకు సాగునీరు విడుదల చేయడమైనదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తూ ముందుకు సాగుతుందని రైతులకు దేశములో ఎక్కడలేని విధంగా మద్దతు ధరతో పాటు 500 బోనాసిస్తున్న రాష్ట్రం ఏకైక తెలంగాణ రాష్ట్రమని వారు అన్నారు. అలాగే రైతులకు నారుమళ్ళకు ముందుగా జూన్ నెలలోనే జూరాల ప్రాజెక్టు రైతులకు సాగునీరు విడుదల చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఘనతని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు రైతు పెట్టుబడి సహాయం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను రాజులను చేస్తానని చెప్పి రైతులను దగా చేశారని వారు అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముందుకు సాగుతుందని రైతులు జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయడం పట్ల రైతులు అక్షయ వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాల ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ శ్రీకాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, విష్ణు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చుక్క ఆసి రెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రాజెక్టు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టా కెక్కిన ప్రభుత్వ భూమి..

**విచారణ చేపట్టాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు**

**అన్ని విధాలుగా ఎంక్వయిరీ చేస్తున్నామన్న తహసీల్దార్**



ఆన్‌లైన్‌లో భూమి సర్వే నంబర్



హెచ్చరిక బోర్డులు పెట్టిన దృశ్యం



ప్రభుత్వ భూమిని చదును చేసిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులతో మిలాఖ తై ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరు పై పట్టా భూమిగా మార్చేస్తారనే ఆరోపణలు వ్యక్తం అవుతుంటాయి. అలాంటి సంఘటన నారాయణ పేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. జిల్లాలో పేరు పేరుగాంచిన ఓ స్థాయిలో ఉన్న వ్యక్తి తన పేరు మీద సుమారు 4.25 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా పొందినట్లు సమాచారం. జిల్లాలో మరికొందరు నాయకులు కూడా పెద్దఎత్తున భూముల ఆక్రమణకు పాల్పడినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నారా యణపేట మున్సిపల్ పరిధిలోని యాదగిరి రోడ్డు పల్లబుర్జ శివారు లో సర్వే నెంబర్ 139 విస్తీర్ణం 4.25 ఎకరాలు రెవెన్యూ రికార్డులో నమోదయింది. గతంలో ఆ భూమిలో రెవెన్యూ అధికారులు గ్రామ కంఠంలోని ప్రభుత్వ భూమి అని అందులో బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఈనెల 20 తేదీన ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారి జెసిపితో హెచ్చరిక బోర్డులు తొలగించినట్లు అట్టి భూమిని వేలానికి కూడా తీసుకెళ్లినట్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్ శనివారం రోజు నారాయణపేట తహసిల్దార్‌కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు సమర్పించారు. ఇదే విషయంపై ఆదివారం రోజు చరవాణి ద్వారా నారాయణపేట తహసిల్దార్‌ను వివరణ కోరగా.....

**విచారణ జరుపుతున్నాం...**

**అమరేందర్ కృష్ణతాసిల్దార్ నారాయణపేట**

అట్టి భూమికి సంబంధించిన అంశం మా దృష్టికి వచ్చింది. భూమి గ్రామ కంఠం కాబట్టి మున్సిపాలిటీ పరిధిలోకి వస్తుంది. మున్సిపాలిటీ అధికారులకు మా తరఫున ప్రభుత్వం భూమిని కాపాడాలని లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. మేము కూడా పూర్తి వివరాలు సేకరిస్తున్నాను. ఏ విధంగా రిజిస్ట్రేషన్ జరిగింది. ఎవరు రిజిస్ట్రేషన్ చేశారు. దీని వెనకాల ఎవరి ప్రమేయం ఉంది నిజానిజాలు అనేది ఎంక్వయిరీ చేస్తున్నాము. విచారణ చేయాలని ఆర్‌ఐకి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# సంఘం బలోపేతానికి రోజుకు 2 గంటలు

**33 జిల్లాలలో వనపర్తి ముందుంచుదాం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



హం బదిలేంగే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త :** ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు రోజుకు 2 గంటలు కేటాయిస్తే 33 జిల్లాలలో వనపర్తి నియోజకవర్గం ముందంజలో నిలుస్తుందని ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిర్వహించిన హం బదిలేంగే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి పలువురు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ సంగం బలోపేతానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, సంఘ నాయకులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మతతత్వ పార్టీలు చేసే విష ప్రచారాన్ని విద్యార్థి లోకం తరిమి కొట్టాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్కొక్క విద్యార్థి నాయకుడు 100 ఓట్లు వచ్చేలా ప్రయత్నించి పార్టీ బలోపేతానికి సహకరించాలని ఆయన అన్నారు. సంఘం సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గ ముందు ఉండాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో నేడు విద్యా వ్యవస్థ పూర్తిస్థాయిలో పటిష్టమవుతుందన్నారు. మొదటగా ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాయకులకు గౌరవంగా స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి వచ్చిన విద్యార్థులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఎన్ఎస్‌యుఐ సంఘం నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జి.పి భవన నిర్మాణాలు పూర్తయ్యేనా..?

- స్లాబ్, శిలాఫలకాలకే పరిమితం
- ఇరుకు గదుల్లో గ్రామ పరిపాలనలతో అవస్థలు
- ముందుకు రాని కాంట్రాక్టర్లు



ఎదులాపూర్‌లో అసంపూర్తిగా నిలిచిన జిపి భవనం



చిన్న వడ్డేమాన్ లో శిలాఫలకానికే పరిమితమైన దృశ్యం

**చిన్నచింతకుంట, జూన్ 22 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేశారు. మండలంలోని ఎదులాపూర్, చిన్న వడ్డేమాన్, సీతారాంపేట, గోప్య నాయక్ తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. ఈ నూతన గ్రామపంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 20 లక్షలు చొప్పున నూతన గ్రామపంచాయతీ భవన నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. దీంతో పాటుగా లాల్‌కోట గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఉపాధిహామీ పథకం కింద రూ.20లక్షలు మంజూరయ్యాయి. లాల్‌కోట గ్రామపంచాయతీ నూతన భవనాన్ని కాంట్రాక్టర్ నిర్మించడంతో ప్రారంభం కూడా జరిగింది. కానీ నూతన గ్రామపంచాయతీలో జిపి భవనాలు ఇప్పటికీ అసంపూర్తిగా నిలిచాయి. ఎదులాపూర్, గోప్య నాయక్ తండలో కాంట్రాక్టర్లు స్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. అలాగే చిన్న వడ్డేమాన్, సీతారాంపేట గ్రామాలలో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. గత ప్రభుత్వం మంజూరు చేసిన జిపి భవన నిర్మాణాలు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చిన 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ఈ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల చేపడితే బిల్లులు వస్తాయో..రావో అన్న అనుమానాలతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నూతన జిపి భవనాలు నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ఎదులాపూర్ గ్రామపంచాయతీ,సీతారాంపేట గ్రామపంచాయతీ పరిపాలన సెట్టర్లో కొనసాగిస్తున్నారు. చిన్న వడ్డేమాన్‌లో ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదిలో ఒకపక్క అంగన్వాడి కేంద్రం, మరో ప్రక్క గ్రామ పంచాయతీ పరిపాలన కొనసాగిస్తున్నారు. గోప్యనాయక్ తండాలో కూడా ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదిలో పంచాయతీ పాలనను కొనసాగిస్తున్నారు. ఇరుకు గదుల్లో గ్రామపంచాయతీ పరిపాలన కొనసాగించడంపై అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుండడంతో రాబోయే రోజుల్లో గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు పూర్తయితే నూతన గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయం లేక ప్రజా సమస్యలపై సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు పడాల్సిందే.. అసంపూర్తిగా నిలిచిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలపై స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దృష్టి సారించి పూర్తి చేయాలని ఆయా నూతన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఎదులాపూర్ గోప్య నాయక్ తండలో నూతన గ్రామపంచాయతీ భవనాలు స్లాబ్ వేసి కాంట్రాక్టర్లు వదిలేశారు. మిగతా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు కోరిన ముందుకు రావడం లేదు.

***అనిల్ కుమార్, మండల పంచాయతీరాజ్ అధికారి***



మా ప్రజా ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం నూతనంగా ఏర్పడిన ఆయా గ్రామాల్లోని జిపి భవనాలు అసంపూర్తిగా నిలిచిపోవడంపై స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పూర్తిచేశాల కృషి చేస్తాం .

***ఎస్.వెంకటేష్ కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ నాయకులు***

## మాట నిలబెట్టుకున్న మంత్రి వాకిటి శ్రీహరి



సాగునీటి విడుదల అనంతరం మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆత్మకూర్ జూన్ 22, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మక్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి రైతులకు ఇచ్చిన మాట అందులో పెట్టుకున్నదని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, ఆత్మకూర్ సింగిల్ విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,తదితరులు వెల్లడించారు. ఆదివారం రోజు ప్రదర్శన జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానమైన డిస్ట్రిబ్యూటరీ ఆరు మరియు మండలంలోని ఎత్తిపోతల పథకాలకు సాగునీటిని విడుదల చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజుగా చేయడమే ఏకైక లక్ష ్యంతో పనిచేస్తుందని అందులో భాగంగానే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆదివారం రోజు జూరాల ప్రాజెక్టు సాగునీటిని విడుదల చేసినట్లుగా వారు తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు జూన్ మాసంలో నీరు విడిచిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతులకు అండగా నిలిచేందుకు ఆరుద్ర కార్తె ఆరంభంలోనే సాగునీటిని విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా తులసి, రాజు యాదవ్, వెంకటన్న, దామోదర్ ,రాజు, అశోక్, తదితరులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడం గ్రామంలో పలు కుటుంబాలకు పరామర్శ

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి**


నివాళులర్పిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

**పెబ్బేరు, జూన్ 22 (ప్రభాతవార్త) :** పెబ్బేర్ మండలం గుమ్మడం గ్రామానికి చెందిన నరోత్తం రెడ్డి భార్య జయమ్మ, బాలిరెడ్డి తల్లి విష్ణువర్ధమ్మ, మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. బాధ నుంచి త్వరగా కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో గుమ్మడం కాంగ్రెస్ నాయకులు హరిబాబు రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కృష్ణయ్య, రోహిత్ రెడ్డి, రాజీవ్ రెడ్డి, సంజీవరెడ్డి, హరిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ సైనికుడికి ఘన సన్మానం


పదవి విరమణ పొందిన గంగపురం భీమయ్య దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జూన్ 22 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగపురం భీమయ్య దేశ సైన్యంలో వివిధ హోదాలలో పని చేసే ఇటీవల పదవి విరమణ పొం దారు. ఈ సందర్భంగా స్వగ్రామాని కి రావడంతో తన పదవ తరగతి స్నేహితులు భీమయ్య దంపతులను పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డ్‌ను బహు కరించారు. తమ స్నేహితుడు భీమ య్య 22 సంవత్సరాలుగా దేశ సేవ కు అంకితమై మన దేశ భూభాగాన్ని కాపాడడంతో పాటు మన భారతదే శం తరుపు నుండి వివిధ దేశాలలో ఆర్మీ తరుపున సేవలందించారు. ఆర్మీ సేవలు వెలకట్ట లేని వని తన స్నేహితులు అన్నారు. సన్మానించిన వారిలో వెల్దండ రవీంద్రచారి, వేణు, సురేష్, ఊర్మిళ, మంజుల, ఆంజనేయులు చారీ, వెంకటేశ్వర్లు, భరత్, రమేష్, శ్రీనివాస్, శ్రీను, వెంకటయ్య, మధుకర్‌రెడ్డి, లింగమయ్య, శేఖర్, గోపాల్, లింగమయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## వైద్యశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

**భూత్పూర్, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రపంచ యోగ దినోత్స వాన్ని భూ త్పూర్ పట్టణ కేంద్రంలోని యునా ని, పీహెచ్‌సీ వైద్యశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. యునాని వైద్యులు డాక్టర్ జహీరొద్దిన్, పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్‌ల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఉద్యోగులు, సిబ్బంధి, యువకులు, విద్యా ర్థు లు యోగలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యోగ విశిష్టతను యునాని వైద్యులు డాక్టర్ జహిరొద్దిన్, పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ స్వాతి, హెల్త్ సూపర్‌వైజర్లు సుధాకర్, భాగ్యలక్ష్మి, , హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు యోగలో పాల్గొని యోగ విశిష్టతను తెలియజేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో కూలి మృతి


ఆర్థిక సహాయం అందజేస్తున్న యువకులు

**బిజినేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో వ్యవసాయ కూలి మృతి చెందిన సంఘటన నంది వడ్డే మాన్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మ్యాతరి వెంకట య్య గ్రామంలో వ్యవసాయ పంట పొలాల్లో కూలిగా జీవనం సాగిస్తున్న ట్లు గ్రామస్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై వెంకటయ్య మృతి చెందినట్లు వివరించారు. మృతుడి కుటుంబానికి గ్రామ యువకులు శెట్టి రాజేష్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. మృతికి కుటుంబీకులను మృతుని కుటుంబీకులకు ధైర్యం చెప్పి భవిష్యత్తులో సైతం భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ సర్పంచ్ ఉష అన్న పాల్గొన్నారు.

## మండలంలో రైతు భరోసా కోసం 398 మంది కొత్త రైతులు నమోదు

**ఇటిక్యాల, జూన్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 21 రెవిన్యూ గ్రామాలలోని జూన్ 5వ తేదీ వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు 446 మందికి గాను 398 మంది రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ అధికారుల వద్ద ఈనెల 20వ తేదీ శుక్రవారం నాటికి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కోసం ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని రైతుల సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించినట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఉమ్మడి మండలం ఇటిక్యాల మండలంలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు 222 మందికి గాను 19 మంది రైతులు అలాగే ఎర్రవల్లి మండలంలో 224 మంది రైతులకు గాను 29 మంది రైతులు కావలసిన ధృవపత్రాలు అందివ్వలేదని వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఈనెల 20వ తేదీ శుక్రవారం నాటికి రైతు భరోసా కోసం ప్రత్యేక యాప్ లో రైతుల వివరాలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులకు కూడా ఆన్లైన్లో నమోదు చేసిన రైతుల కు రైతు భరోసా నిధులు వారి అకౌంట్‌లలో జమ కావడం జరుగుతుందన్నారు.

## పానగల్ ఇన్చార్జి ఎడిఎగా డాకేశ్వర్ గౌడ్


డాకేశ్వర్ గౌడ్

**వీపనగండ్ల, జూన్ 22 ప్రభాతవార్త :** పానగల్ వీపనగండ్ల చిన్నంబావి మండలాలకు వ్యవసాయ ఏ.డి.ఏ గా పనిచేసినటువంటి చంద్రశేఖర్ ఇటీవల బదిలీపై వెళ్లగా దాని స్థానంలో వీపనగండ్ల మండలానికి చెందిన వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ కు వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఏ.డి.ఎ.గా బాధ్యతలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఈ మూడు మండలాలకు సంబంధించి ఈయన బాధ్యతల్లో తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిగా ప్రభుత్వ నుంచి సర్క్యులర్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం వ్యవసాయ శాఖ సంబంధించి వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండడంవల్ల ఈ పోస్టును ఖాళీగా పెడితే ఇబ్బందికరంగా ఉంటదని ఆలోచనతో ప్రభుత్వము సీనియర్ వ్యవసాయ అధికారైన డాకేశ్వర్ గౌడ్ కు ఈ బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిసింది .

# బడి బస్సులు భద్రమేనా...

- కొన్ని సంస్థలు నిబంధనలు పాటించడం లేదు
- స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ చేయించేందుకు వెనుకడుగు
- యజమానుల తీరు మారకుంటే చర్యలు తప్పవు.. ఆర్టీఏ జిల్లా అధికారి


మెఘా గాంధీ ఆర్టీఏ జిల్లా అధికారి

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** జిల్లాలో పాఠశాల ప్రారంభమై పది రోజులు అవుతున్నప్పటికీ అనేక సంఖ్యలో బస్సులు ఫిట్‌నెస్ చేయించుకోవాల్సి ఉంది. ఇందులో కొన్ని 15 సంవత్సరాల కాల పరిమితి దాటినమైనప్పటికీ వాటి యజమానులు రవాణా శాఖ అధికారుల వద్ద డిస్పోజల్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు మమ్మల్ని ఎవరేం చేస్తారని అనుకున్నారో ఏమో చిన్నపిల్లలను పాఠశాలలకు తరలించే స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. విద్యాసంస్థల వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలంటే కొన్ని ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలి . వాహనాల్లో స్టూడెంట్‌లకు సులభంగా ఎక్కి దిగడానికి మెట్ల అమరిక ఉండాలి. కిటికీల నుంచి చేతులు, తల బయట పెట్టకుండా జాలీలు ఏర్పాటు చేయాలి. బస్సులో ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. స్కూల్ వెహికిల్స్ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించాలి, ఆర్టీఏకు పన్ను చెల్లించి ఉండాలి, బస్సు నడిపే డ్రైవర్ 60 ఏళ్లలోపు వారై ఉండాలి. 15 ఏండ్లు దాటిన వాహనాలు రోడ్లపై తిప్పకూడదు. స్కూల్ బస్సుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, అయితే ఇందులో చాలా నిబంధనలు పాటించడం లేదు. కాబట్టే విద్యాసంస్థల యాజమాన్యాలు ఫిట్ నెస్ టెస్టుకు రావడం లేదని తెలుస్తోంది. స్కూలు యాజమాన్యాలకు నోటీసులు ఇస్తున్నామని, రూల్స్ పాటించకపోతే సీజ్ చేస్తామని ఆర్టీఏ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**విద్యాసంస్థల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలి : ఆర్టీఏ జిల్లా అధికారి మెఘా గాంధీ**

విద్యార్థులను రవాణా చేసే విద్యాసంస్థల వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని జిల్లా రవాణాశాఖ అధికారి మేఘా గాంధీ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 160 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 115 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 44 బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. 15 ఏండ్లు దాటిన 34 విద్యాసంస్థల బస్సులు గుర్తించినట్లు ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిరగొద్దని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1 బస్సు సీజ్ చేయడం జరిగింది. దాదాపు 11 స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పర్మిషన్ లేని వాహనాల్లో విద్యార్థులను రవాణా చేస్తే సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థల వాహనాల నిర్వహణ బాధ్యత ఆయా యాజమాన్యాలదే అని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకొని వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మరోవైపు స్కూల్‌కు 200 మీటర్ల దూరంలో ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం : ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**చిన్న చింతకుంట, జూన్ 22 ప్రభాతవార్త :** నిరుపేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల (చాకలి పద్మ, బోయ మండ్ల దాసమ్మ)లకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసినా, ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ, రూ.500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని బస్టాండ్ కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేంద్ర రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బోయ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి సీతన్న, నాయకులు మణివర్ధన్ రెడ్డి, శాంతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, పోలీస్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి నివేదికను వెలువరించాలి : రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్

**పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి**



మాట్లాడుతున్న టిఎస్ యుటిఎఫ్ నాయకులు

**నారాయణపేట టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం ఆదివారం స్థానిక దయానంద విద్యా మందిర్‌లో జిల్లా అధ్యక్షులు కె.శివరాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి కె రవికుమార్ హాజరై మాట్లాడుతూ 2023 జూలై 1 నుండి అమలు కావాల్సిన పిఆర్సి నివేదికను వెంటనే వెలువరించి మెరుగైన పిఆర్సి ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను మిగిలిన డీఏలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా డీఈవో పోస్టులు, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ పోస్టులను ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎనుమరేటర్లకు రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 101 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. రెసిడెన్షియల్ పాఠశాలల పని వేళలు మార్చాలని, కేజీబీవీ టీచర్లకు బేసిక్ పే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు కే.బాలాజీ ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ ఎస్ రవికుమార్, జిల్లా కార్యదర్శిలు గోవిందు, వెంకట్ నాయక్, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్‌లో మొదలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలకు మార్క్ అవుట్ ఇచ్చిన అధికారులు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు**


కొండేరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్క్ అవు ట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు

**ఇటిక్యాల, జూన్ 22 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గానికి ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయగా గ్రామాల లబ్ధిదారుల వారిగా జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ 2 రోజుల క్రితం మండలాల ఎంపీడీవోలకు జాబితాను పంపించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మొదటి రోజు అలాగే ఆదివారం రెండవ రోజు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వారి ఖాళీ స్థలాలలో ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ ఏఈలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండలాల పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు గాను ముగ్గు పోసి మార్క్ అవుట్ ఇస్తున్నారు. ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బీచుపల్లి, వెంకటేష్. హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గురు లబ్ధిదారులకు ఇందిరమ్మ నిర్మాణాలకు ముగ్గుపోసి మార్క్ అవుట్ ఇచ్చారు. అలాగే రాజోలి మండలం పచ్చర్ల గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతేకాక వడ్డేపల్లి మండలం బుడమోర్సు గ్రామంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగశిరోమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోశారు. అలాగే చాగాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక, మాజీ ఎంపిటిసి రాముడు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ గౌడ్, చాంద్ పాష లింగన్న తదితరులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారులతో కలిసి మార్క్ అవుట్ ఇచ్చారు.

## పేరూర్ పేరును శిఖరాగ్రాణ నిలబెడదాం

**పాఠశాల వజ్రోత్సవాలను విజయవంతం చేద్దాం**


పేరూరు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర, జూన్ 22 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గం పేరూరు గ్రామ పాఠశాల వేలాదిమంది ప్రపంచస్థాయి మేధావులకు ఖార్ఖాన. 1950లో గ్రామానికి చెందిన మాజీ జడ్పీ చైర్మన్ కీ॥ కేకే రెడ్డి స్థాపించిన ఈ పాఠశాలలో 75 ఏళ్ల క్రితం నుండి విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులు నేడు విద్య, వైద్యం పారిశ్రామిక సామాజిక, రాజకీయ, వ్యాపార, రంగాల్లో ఓ వెలుగు వెలుగుతున్నారు. పాఠశాల ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న వేళ బడి పిలుస్తోంది. అభివృద్ధి పథం వైపు నడిపించమంటుంది అంటూ పూర్వ విద్యార్థులు ఆదివారము పేరూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డిసెంబర్ నెలలో నిర్వహించబోయే వజ్రోత్సవాల వేడుకకు సంబంధించి తొలి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పలు కీలక అంశాలపై తీర్మానం చేశారు. ప్రధానంగా పాఠశాల అభివృద్ధి ఇక్కడ ఉపాధ్యాయులకు ఆయ పాఠశాల పూర్వ విద్యార్థులతో భరోసా, పాఠశాల మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన కార్పొరేట్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు తీర్చిదిద్దడం. ఏడాది చివరి మా సం వరకు వజ్రోత్సవాలను విజయవంతం చేయడానికి 75 ఏళ్ల నుండి ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ప్రతి బ్యాచ్ నుండి ముగ్గురు సభ్యు లుగా ప్రత్యేక కమిటీ కార్యచరణ దిశగా అడుగులు వేస్తున్నారు వీరు. ఇప్పటికే సంబంధిత కార్యచరణ బృందం సిద్ధమైంది. వజ్రోత్సవాల నిర్వహణ నాటికి కమిటీ మూడు పర్యాయాలు కీలక సమీక్ష సమావేశాలు నిర్వహించనుంది. రాబోయే తరాలకు కాబోయే మార్గదర్శక కాగడలవుదాం కలిసికట్టుగా మన బడిని అభివృద్ధి పథం వైపు నడిపిద్దాం అంటూ వజ్రోత్సవాలకు వడి వడిగా అడుగులు వేస్తున్నారు నాటి పాఠశాల పూర్వ విద్యార్థుల 75 వసంతాల బృందం.

## వట్టెం వెంకన్న సన్నిధిలో కలెక్టర్ దంపతులు


వట్టెం వెంకన్న సన్నిధిలో పూజలో పాల్గొన్న కలెక్టర్ దంపతులు

**బిజినేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ దంపతులు ఆదివారం వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దేవస్థాన యాజమాన్యం, ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు వెంకటేశ్వర స్వామి, లక్ష్మి, గోదాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చక బృందం స్వామివారి శేష వస్త్రాలతో కలెక్టర్ దంపతులను సన్మానించి ఆశీర్వచనం ఇచ్చారు.

## ఇంటింటికి తిరుపతి ప్రసాదం పంపిణీ


ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ జూన్ 22, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ ప్రజలకు మాజీ సచివాలయ వార్డు సభ్యులు గడ్డ మీద శ్రీనివాసులు, ముదిరాజ్ నేతృత్వంలో ఇంటింటికి తిరుపతి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన ఆదివారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ బీసీ కాలనీ ప్రజలు, ఆత్మకూర్ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తిరుపతి దైవదర్శనం అనంతరం కాలనీ ప్రజలకు ఇంటింటికి తన కుమారుడి పేరిట తిరుపతి లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు. గత రెండు నెలలుగా బీసీ కాలనీలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సైతం తన సొంత నిధులు 80,000 వెచ్చించి మంచినీటి పైప్ లైన్ , మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు.

## పురాతన ఆలయాలను కాపాడుకోవాలి

**విజయవంతమైన 33వ వారం మనగుడి మన బాధ్యత కార్యక్రమం**


హిందూ జాగృతం సభ్యులు

**పెబ్బేరు, జూన్ 22 ప్రభాతవార్త :** పెబ్బేరు హిందూ జాగృతం సభ్యుల, అయ్యవారిపల్లి గ్రామ హిందూ బంధువుల సహాయ సహకారాలతో తిప్పాయిపల్లి గ్రామ శివారు, అయ్యవారిపల్లి గ్రామ శివారులోని అతి పురాతనమైన శివకేశవ ఆలయం, కోనేరును మనగుడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత మొదటి విడత ఆదివారం రోజు ఉదయం 6:00 నుండి 10 గంటల వరకు విజయవంతంగా పూర్తి చేసుకున్నది. ఈ పుణ్య కార్యక్రమానికి సహకరించిన అయ్యవారిపల్లి హిందూ బంధువులకు, పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులకు గ్రామ ప్రజలు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## గోమాతకు చికిత్స చేపట్టి మానవత్వం చాటుకున్న యువత


గోమాతకు వైద్యం చేస్తున్న పశువైద్య డాక్టర్

**నారాయణపేట టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలో గోమాతకు అనుకోని పరిస్థితుల్లో ప్రమాదవశాత్తు కొమ్ము విరిగి రక్తం కారుతూ ఉంది. అంత బాధ ఉన్న గోమాత పశు గ్రాసం కోసం పట్టణంలో అటు ఇటు సంచరిస్తూ తిరుగుతూ ఉంది. దృశ్యం అందరూ చూస్తున్న ఏం చేయలేని పరిస్థితి. అటు ఇటు ఇటు అటు చర్చించుకుంటున్న మాట నారాయణపేట బజరంగ్ దళ్ యువతకు తెలిసింది. స్పందించిన బజరంగ్ దళ్ యూత్ ఇబ్బందుల మధ్య గోమాతను పట్టుకొని పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. గోమాత పడుతున్న బాధను చూసి మానవత్వంతో చికిత్స చేపట్టిన బజరంగ్‌దళ్ యువతకు పశు వైద్య డాక్టర్‌ను పలువురు అభినందించారు.

జూరాల నుంచి మూడు గేట్ల ద్వారా నీటి విడుదల

# శ్రీశైలానికి పోటెత్తిన వరద

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయినిగా కొనసాగుతున్న ప్రియదర్శిని జూరాల డ్యామ్ జలకలను సంతరించుకున్నది. గత వారం రోజులకు పైగా ఎగువ ప్రాంతం కర్ణాటక నుంచి వరద పోటెత్తడంతో జూరాల నిండుకుండలా మారింది. దీంతో దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. ఆదివారం జూరాలకు 53000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా మూడు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు.



జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 8.869 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 38,164 క్యూసెక్కులు స్పిల్ వే ద్వారా 12,303 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టుకు 650 క్యూసెక్కులు కోయిల్ సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్‌కు 150 క్యూసెక్కులు సమాంతర కాలువకు 850 క్యూసెక్కులు బీమా లిఫ్టుకు 750 క్యూసెక్కులు, విడుదల చేస్తున్నారు. మొత్తంగా జూరాల నుంచి 53,771 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది. శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరదజూరాల డ్యాం నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తారు. దీంతో వరద నేరుగా శ్రీశైలం జలాశయానికి చేరుతుంది. కాగా ప్రస్తుతం జూరాల నుంచి శ్రీశైలానికి 60,587 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా ఔట్ ఫ్లో నిల్‌గా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. నిల్వ సామర్థం ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరింది. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుతుత్పత్తిని అధికారులు నిలిపేశారు.

# పాటల పల్లకిలో గోడ పత్రిక ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** ఈ నెల 29 వ తేదిన మహబూబ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో తెలంగాణ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న "పాటల పల్లకిలో 12 గంటలు పాలమూరులో" గోడ పత్రికను గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించి కళాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమైనదని,కళాకారుల పాటతోనే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది ఆయన చెప్పారు. పాటల పల్లకిలో 12 గంటలు పాలమూరులో కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, కవి, గాయకులు నేర్నాల కిషోర్, టి పిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాలరఘు,టంకర శ్రీనివాసులు,ఎదిర నర్సింహులు, టి.రాంచందర్, బాలస్వామి, కొండయ్య, భాస్కర్, శ్రావణ్ కుమార్, రామకృష్ణ, సాయిరాం, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం**

**విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగా హన కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాఠశాలలు కళాశాలల విద్యార్థులకు, స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి చట్టబద్ధమైన పరిణామాలు వివరించారు. ప్రచార ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, బహిరంగ సమావేశాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి సామాజిక బాధ్యతని, యువతను ఈ మాయాజాలం నుండి కాపాడటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ప్రతి గ్రామం, ప్రతి స్కూల్, ప్రతి యువహృదయంలో అవగాహన కల్పించే లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి**

**జడ్చర్ల, జూన్ 22 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. జడ్చర్లలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సిఐటియు జిల్లా కార్యదర్శివర్గం సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయాలని భావిస్తున్నదని అందులో భాగంగానే కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని వేగవంతం చేస్తున్నన్నారు. పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించే విధంగా లేబర్ కోడ్లలో వారికి అనుకూలంగా చట్టాలను మార్చడం జరిగిందని, వీటిని వ్యతిరేకిస్తూ భారతదేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి, సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, వి.కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్ కుమార్, కొమరలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యల పట్ల

# ఎన్ఎస్‌యుఐ నిరంతరం పోరాటం చేయాలి

**వెంకట్ స్వామి తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు...!**

**వనపర్తి, జూన్ 22 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ విభాగం అధ్యక్షులకు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మండల్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్‌రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థి సమస్యల పట్ల ఎన్ఎస్‌యుఐ విభాగం ఏ విధంగా పనిచేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి దశ నుంచే విద్యార్థి ఆర్గనైజేషన్ ఉండి విద్యార్థి సమస్యలను పట్ల పోరాటం చేయాలని ఉద్దేశంతో ఎన్ఎస్‌యుఐని చేర్చడం జరిగింది. భారతదేశ యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ఎన్ ఎస్‌యుఐ విభాగం నిరంతరం పనిచేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వందాదాపుగా విద్యార్థి సమస్యలు తలెత్తకుండా పరిపాలన కొనసాగిస్తుందని అని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మండల్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, కోళ్లవెంకటేష్, అబ్దుల్లా, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.

# స హ చట్టం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**పాల్గొన్న వనపర్తి జిల్లా ప్రతినిధులు బొల్ల మోని దర్గేష్, నక్క సుధాకర్**

**చిన్నంబావి, జూన్ 22 ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్, చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి నక్క సుధాకర్, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం విధి విధానాలు వివరించారు. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులను ఎప్పటికప్పుడు ప్రశ్నించి ప్రజల పక్షాన ధైర్యంగా నిలవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సమాజంపై బాధ్యత గల ప్రతి పౌరుడికి వజ్రాయుధం లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలమోని దర్గేష్ మాట్లాడుతూ చట్టం నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర నలు మూలల నుండి వివిధ జిల్లాల ప్రధాన కార్యదర్శులు, వివిధ మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పూలే దంపతుల జీవితం స్ఫూర్తిదాయకం

**మహిళా ఉపాధ్యాయురాలిగా**

**సావిత్రిబాయి నిస్వార్థ సేవలు**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పూలే**

**దంపతుల విగ్రహావిష్కరణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 22 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి భాయి పూలే దంపతుల జీవితం స్ఫూర్తిదాయకం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బోయపల్లి 16వ వార్డులో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతి బా పూలే, సావిత్రి భాయి పూలే దంపతులు స్త్రీ విద్య మరియు వారి హక్కుల కోసం కృషి చేశారని, అంటరానితనాన్ని వారు వ్యతిరేకించారని ఆయన చెప్పారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె బాలికల విద్య కోసం నిస్వార్థంగా సేవ చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు సావిత్రి భాయి పూలే స్త్రీ విద్యకు చేసిన సేవలకు గుర్తింపుగా పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రి భాయి పూలే విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామంలో ఉన్న ఏ పిల్లవాడు కూడా ఇంట్లో కూర్చోకుండా పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని, అందుకు గ్రామంలోని అన్ని ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని, అది తమ బాధ్యతగా భావించాలని ఆయన చెప్పారు. మన పిల్లలంతా ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక శాతం నిధులు తెచ్చి ఖర్చు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుట కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, అందులో భాగంగా పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్, లా కళాశాలు తీసుకురావడంతో పాటు, మహబూబ్ నగర్ కు ఐఐఐటి కళాశాలను తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇంకా ఎన్నో గొప్ప గొప్ప విద్యాసంస్థలు మహబూబ్ నగర్ కు తెచ్చేందుకు కృషి చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పూలే దంపతుల విగ్రహాల ధాతలు లక్ష్మినారాయణ, వినోద్ గౌడ్‌లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అంతకుముందు బోయపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం గ్రామంలో కొలువైన సంజీవకొండ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు జాజి మొగ్గ నర్సింహులు, శరత్, దండోరా నర్సింహులు, సిఎంఓ బాలు యాదవ్, గోపి నాయక్, అబ్దుల్ హక్, దేవేందర్, వెంకట్ రాములు, శ్రీనివాసాచారి, రామాంజనేయులు, రాములు, తులసిరాం నాయక్, యాదయ్య, గోపాల్ యాదవ్, నర్సింహులు, బిసి ఐక్యవేదిక సభ్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పూలే దంపతుల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# మక్తల్ పట్టణంలో ఒలంపిక్ రన్ కార్యక్రమం

**మక్తల్ టౌన్,జూన్ 22 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో ఒలంపిక్ క్రీడా దినం సందర్భంగా ప్రతి ఏటా జూన్ 23న ఒలంపిక్ డే నిర్వహణ జరుగుతుంది.ఈసారికుడా నల్లజానమ్మ గుడి దగ్గర సిఐ రామ్ లాల్‌చే ఒలింపిక్ కాగడ జ్యోతిని వెలిగించి పరుగు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి గోపాలం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఒలంపిక్ రన్ పురవీధుల గుండా పరుగును ప్రారంభించి అంబేద్కర్ చౌక్ కూడలి వద్దకువచ్చి అక్కడ విద్యార్థులు యువతను ప్రోత్సహించే విధంగా ప్రతి విద్యార్థికి క్రీడల్లో ఏదో ఒక ప్రావీణ్యం ఉంటుందని, ఆ క్రీడలో వారిని ఉత్సాహపరిచే విధంగా సమాజంలో అవగాహన తీసుకురావడం ఎంతైనా అవసరమని ఈ ఒలంపిక్ రన్‌ను నిర్వహించామని తెలియజేశారు. మన ప్రాంతంలో ఎంతోమందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దు తున్నామని, అలాగే ప్రస్తుతం విద్యార్థులను పాఠశాలలకు ప్రతి పాఠశాలలో గురుకుల పాఠశాలల లో ఉన్న విద్యార్థులకు మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు ఎంతో అవసరమని విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని తెలియజేశారు. ఒలిపింక్ దినోత్సవం నాడు, క్రీడల ద్వారా ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చాలనే ఒలింపిక్ ఉద్యమం లక్ష్యాన్ని మనం జరుపుకుంటాము. మనం క్రీడలు చేసినప్పుడు, అది మన మనస్సును శరీరాన్ని బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుందనీ మనం క్రీడలు ఆడినప్పుడు, అది ఎల్లప్పుడూ మన ఉత్తమమైన వాటిని ఇవ్వడానికి మనల్ని ప్రేరేపిస్తుంది. అది మనల్ని కలలు కనేలా చేస్తుందనీ అది ఆనందాన్ని వ్యాపింపజేస్తుందనీ మనల్ని ఒక చోట చేర్చుతుంది. ప్రతిరోజూ మరింతగా కదిలేలా మనం ప్రేరేపించాలనుకుంటున్నామనీ అన్నాను. క్రీడ శారీరక శ్రమ ఆరోగ్యకరమైన శరీరాలు, ఆరోగ్యకరమైన మనస్సులు, స్థితిస్థాపక సమాజాలకు తక్కువ ఖర్చుతో కూడిన, అధిక ప్రభావ సాధనం ఒక క్రీడ అని తెలియజేశారు. ఒలంపిక్ రన్ నిర్వహించిన తర్వాత పట్టణంలోని క్రీడా మైదానం యందు విద్యార్థులకు పతకాలు ప్రధానం చేశారు. ఈ యొక్క మెడల్స్ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పతాకాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, నాయకులు కట్ట సురేష్, కావాలి ఆంజనేయులు, పిడి రూప, మీనా కుమారి, దీప, అంబ్రేష్, దామోదర్, రమేష్, జగదీష్, మంజుల, వెంకటేష్, బాలమణి క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఒలంపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న సిఐ

# నరేందర్ ఎన్నిక ఏకగ్రీవం

**ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం**

**లిమిటెడ్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక**

**మహబూబ్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహబూబ్ నగర్ జిల్లాకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏ.నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ మహబూబ్ నగర్ జిల్లాకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుని గా కార్యవర్గ సభ్యులు నుండి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏ.నరేం దర్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పి.రఘురాం, కార్యదర్శిగా తిరుమల గిరి రామకృష్ణ, కోశాధికారిగా టి. రాజ శేఖర్, డైరెక్టర్లుగా ఎల్లమ్మ, జి.అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, కె.మౌనిక, జి.రాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.రాజ శేఖర్ ప్రకటించారు. 9 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికకు (ఓపెన్ 6,మహిళలు 2,ఎస్.సి,ఎస్. టి రిజర్వ్ 1) జూన్ 17 నుండి 19 వరకు నామినేషన్‌లు స్వీకరించారు.జూన్ 20 న నామినేషన్ పత్రాల పరిశీలన చేశారు.జూన్ 21 న నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం 9 స్థానాలకు 9 మంది నామినేషన్ లు ఆమోదం తెలుపుతూ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక ప్రకటించారు. జూన్ 23 న కార్యవర్గ సభ్యుల నుండి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి పదవులకు ఎన్నిక నిర్వహణకు సమావేశం జరిపి నామినేషన్ స్వీకరించగా ఒక్కొక్క స్థానానికి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. 22 జూన్ 2030 వరకు 5 సం.లు పదవీ కాలం కొనసాగుతారు. ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను పలువురు ఉద్యోగులు అభినందించారు.



అధ్యక్షుడు నరేందర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

# ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి**

**నారాయణపేట టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సివిఆర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు.అభివృద్ధి విషయంలో ఎవరి సూచనలు సలహాలు అవసరం లేదన్నారు. మొరిగేవారు మొరుగుతూనే ఉంటారని మా ధ్యేయమంతా అభివృద్ధి పైనే అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న 69 జీవో అమలుతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే పాదం బంగారు పాదం ఉన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న నియోజకవర్గాన్ని ప్రతిపక్షా పార్టీలు నాయకులు బురద జల్లడం సరికాదన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి న్యాయం చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పేట ఏరియా ఆసుపత్రిని ఇంజనీరింగ్ అధికారుల ఆదేశాల మేరకే ప్రజా సంక్షేమ ని ఆశించి తరలించడం జరిగింది అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి 69 జీవో అమలు చేసి ఈ ప్రాంత రైతుల పాదాలు కడుగుతానని చెప్పిన అప్పట్లో ఎందుకు నెరవేర్చలేదన్నారు. రాజకీయ ఉనికి కోసం మాట్లాడడం సరికాదని ప్రశాంతమైన వాతావరణంలో నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఈ ప్రాంతానికి సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పథంలో నడవడమే లక్ష్యమన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో శంకుస్థాపనలే తప్ప నిలబెట్టింది ఏమీ లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని త్వరలో చిన్న పిల్ల ఆసుపత్రిని చేర్పించేందుకు చర్యలు కొనసాగుతున్న అన్నారు. బిఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు తప్ప జరిగింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,పట్టణ నాయకులతోపాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి

# మక్తల్ బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు

**మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**మక్తల్ టౌన్, 22 ప్రభాతవార్త:** మక్తల్ బస్టాండ్‌లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పూర్తి స్థాయిలో నిఘా ఉంచి,ఫింగర్‌ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మక్తల్‌బస్టాండ్‌లో అనుమానితవ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరి పాల్గొన్నారు.

# యువకుడిపై ఇనుపరాడుతో నలుగురి దాడి

**నవాబుపేట, జూన్ 22 ప్రభాతవార్త :** అమ్మాయి కొన్ని రోజులుగా ఫోన్ చేస్తుందని నిజాయితీగా అమ్మాయి తండ్రి దగ్గర చెప్పినందుకు యువకుని ఫోను లాక్కొని యువతి తండ్రి మరియు బాబాయి వారి దగ్గర వ్యక్తులు నలుగురు కలిసి అబ్బాయి పై ఇనుప రాడ్డుతో దాడి చేసిన ఘటన మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసు అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన పట్నం వేణుగోపాల్ తండ్రి యాదయ్యకు గత సంవత్సరం నుండి అదే గ్రామానికి చెందిన మానేపురం గీత,పట్నం వేణుగోపాల్‌కు ఫోను చేయ సాగింది. కొన్ని రోజుల తర్వాత వేణుగోపాల్ అమ్మాయి తండ్రికి సమాచారం ఇవ్వగా అమ్మాయి తండ్రి వేణుగోపాల్ ఫోన్ లాక్కొని పెట్టుకున్నాడు. అనంతరం ఈనెల 18వ తారీకు నా ఫోను నాకు ఇవ్వు అని అమ్మాయి తండ్రిని అడగగా యువతి తండ్రి, బాబాయి అతని దగ్గరి వ్యక్తులు నలుగురు కలిసి పట్నం వేణుగోపాల్ ను ఇనుపరాడ్డుతో గాయపరిచారు. వేణుగోపాల్‌ను తమ్ముడు విడిపించి షాద్నగర్ లోని హాస్పిటల్లో అడ్మిట్ చేశారు. కోలుకున్న వేణుగోపాల్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులను సన్మానించిన కేంద్ర మంత్రి



**నారాయణపేట, జూన్ 22 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలో గురునాథ్ రావు అనిత దంపతుల కుమార్తె తేజస్విని ఇంటర్మీడియట్లో ప్రథమ స్థానం సాధించగా కుమారుడు నితిన్ కుమార్ పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించడంతో హైదరాబాద్‌లో ఎస్ఎస్‌కె సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సమావేశంలో ఇద్దరు పిల్లలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సన్మానించి అభినందించారు.

# ఆలూరు భీమ్‌రాజ్ పార్థివ దేహానికి నివాళి

**కౌన్సిలర్ శశి కిరణ్ కుటుంబ**

**సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, జూన్ 22 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 26 వ వార్డు కౌన్సిలర్ ఆలూరి శశి కిరణ్, తండ్రి ఆలూరి భీమ్‌రాజ్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి భీమ్‌రాజ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. శశి కిరణ్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దని మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట జడ్పీ మాజీ ఛైర్మన్ కొడంగల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, నాయకులు కరాటే శీను, నాగిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**గోపన్ పల్లి గ్రామ నాయకులు**

**దేవరకద్ర,జూన్22 ప్రభాతవార్త :** నిరుపేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలిచిందని గోపన్ పల్లి మండల నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు అన్నారు. ఆదివారం దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పేదవాడి సొంతింటి కలను సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో, గోపన్ పల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్లానింగ్, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల సందర్శనకై ప్రత్యేక బస్సులు

**వనపర్తి ఆర్టిసి డిపో మేనేజర్ వేణుగోపాల్**

**వనపర్తి రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రాల సందర్శనకై ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు వనపర్తి ఆర్టిసి డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలియజేశారు.ఈనెల అమావాస్య సందర్భంగా పంచముఖి, మంత్రాలయముకు ప్రత్యేక డీలక్స్ బస్సులు 25 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు అలాగే అరుణాచల యాత్ర కాణిపాకము, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కంచి, శ్రీకాళహస్తికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఈనెల 27 వ తేదీన సాయంత్రము బయలుదేరుతాయని అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షుడికి సన్మానం

**చిన్నంబావి, జూన్ 22 ప్రభాతవార్త :** ఇటీవల చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొగ్గు కురుమయ్యను మండల వాల్మీకి సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బిజెపి పెద్దపీట వేస్తుందని మండల వాల్మీకి సోదరులు పార్టీలకతీతంగా సత్కరించడం ఆనందం కలిగించిందనీ, బిజెపి పార్టీ తనపై నమ్మకంతో మండల స్థాయిలో ఉన్నత పదవికీ అవకాశం కల్పించిందని పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరిస్తామని,పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సుధాకర్ నాయుడు, సత్యనారాయణ, రాజ్ కుమార్, తిరుపాలు, వెంకటేష్ నాయుడు, మధు, గోపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ

**చిన్నంబావి, జూన్ 22 ప్రభాతవార్త :** చిన్నంబావి మండల కేంద్రం నిర్వహించిన బిజెపి వికాసిత్ భారత్ మండల కార్యశాల కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి పార్టీ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు సుధాకర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ అంటే నియమ నిబంధనలు, క్రమశిక్షణ కలిగిన పార్టీ ఒక కుటుంబ పాలనా పార్టీ కాదనీ కార్యకర్తల పార్టీ అని తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రపంచంలోనే అగ్రరాజాలతో మన దేశం పోటీ పడుతుందని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అమలు చేస్తున్నటువంటి ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సమాచార చట్టం జిల్లా అధ్యక్షులుగా కోళ్ళసురేష్


నియామక పత్రం అందుకుంటున్న సురేశ్

**దోమ. జూన్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగ పడుతుందని వికారాబాద్ జిల్లా సమాచార హక్కుచట్టం నూతన అధ్యక్షులు కోళ్ళ సురేష్ అన్నారు. ఆదివారంనాడు హైద్రాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జాతీయ,రాష్ట్ర సమాచార హక్కుచట్టం సాధన కమిటి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా దోమమండలము బోంపల్లి గ్రామము మాజి సర్పంచ్ కోళ్ళ సురేశ్ ను వికారాబాద్‌జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూజాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు శ్రవంతి చేతుల మీదుగా నియామకపత్రంఅందుకున్నారు. ఉపాధ్యాక్షులుగాషేక్‌గౌస్, కార్యదర్శులుగా నరేష్,సాయిరాం,నియమించినట్లు సురేష్ తెలిపారు. ప్రభుత్వం చేస్తున్నకార్యక్రమాలు,అన్నిప్రభుత్వశాఖల కార్యా లయముల్లో ప్రజలకు అవసరమయ్యే సమాచారంను తీసుకునేందుకు ఈ చట్టం ఎంతో పనిచేస్తుందని అందుకు అధ్యక్షులుగా నియమితులైన నేను ప్రజలకు చేరువలో ఉంటానని హామి ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గోన్నట్లు తెలిపారు.

## పిచ్చిమొక్కలను తొలగించాలి


కాలువలలో మొలిచిన పిచ్చిమొక్కలు

**పెద్దేముల్, జూన్ 22, ప్రభాతవార్త:** కోటపల్లి కాలువలలో మొలిచిన పిచ్చి మొక్కలను ఉపాధి హామి పనుల ద్వారా తొలగించాలని ఆయా గ్రామాల రైతులుడిమాండ్ చేస్తున్నారు. కాలువలలో పిచ్చి మొక్కలు మొలవడం వల్ల ప్రాజెక్టు ద్వారా వదిలే నీరు సక్రమంగా పంట పోలాలకు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పిచ్చి మొక్కలు మొలవడం ద్వారా డ్రాపులు, తూముల షట్టర్లు కూడా ద్వంసం అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పిచ్చి మొక్కలనుతొలగిస్తే ఆయా గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. ఎక్కడ చూసిన కాలువలలో పిచ్చిమొక్కలు మొలిచి కాలువల ఉనికి లేకుండాపోతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోట్ల రూపాయిలు వెచ్చించి ప్రాజెక్టు, కాలువల నిర్మాణం చేపట్టిన చిన్నపాటి మరమ్మత్తులు చేయకపోవడంతోకాలువలుకూరుకుపోతున్నాయనిరైతులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కాలువలలో మొలిచినపిచ్చిమొక్కలను ఉపాధి పనుల ద్వారా తొలగించి రైతులకు మేలు చేకూరేలా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి


టీ టైమ్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో నూతనంగాఏర్పాటుచేసినటీటైమ్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మిద్దెవంశీ,శశిధర్‌లను ఆయన అభినందించారు. బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, అత్తాపురంమహేందర్ రెడ్డి, చేగు సుధాకర్, రంగన్నగౌడ్,అనిల్‌కుమార్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, ఆంజనేయులు, గణేష్ నాయక్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జూన్22, ప్రభాత వార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి. వెంకటేష్ తెలిపిన కథనం ప్రకారం పట్టణ సమీపంలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు ఎదుట రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. కల్వకుర్తి వైపు నుండి మధ్యప్రదేశ్ కు వెళుతున్న కాటన్ లోడ్‌తో వెళుతున్న లారీ ఎంపి 07హెచ్‌బి 3745 అదే రూట్‌లో వెళుతున్న బైకు టిఎస్ 07జిఎస్ 1331 ఢీ కొట్టిందన్నారు. దీంతో బైక్ నడుపుతున్న ముర్తోజపల్లి గ్రామానికి చెందిన కాలే మహేందర్ నాథ్ అలియాస్ టిల్లు( 23) లారీ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కన్నుమూశాడు. యువకుడు మృతితో ముర్తుజపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వెల్లడించారు.

**ఎమ్మెల్యే పరామర్శ.....**

ఆమనగల్లుపట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన కాలే మహేందర్‌నాథ్ కుటుంబసభ్యులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపరామర్శించారు. హైదరాబాద్ నుండి నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యేరోడ్డు ప్రమాదం తెలుసుకుని అక్కడి చేరుకున్నారు. ఘటన వివరాలను తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..


**నిజాంపేట్, జూన్ 22, ప్రభాతవార్త :**

మైటాస్ సబ్ స్టేషన్‌లోని 11కేవీ వెంకట్ సాయి ఫీడర్‌లో నేడు ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు అలాగే 11కేవీ కెఎన్‌ఆర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జర్నలిస్ట్ కాలనీ, బండారిలేఅవుట్ ప్రాంతం, భీమ్‌రాజ్ వెంచర్, భవ్యాస్ ఆనంద్, కెటిఆర్ కాలనీ, నిజాంపేట్, ప్రతాప్ రెడ్డి లేఅవుట్, మధురానగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఓ ప్రకటలో తెలిపారు.

## యువత క్రీడల్లో మరింతగా రాణిస్తేనే సమాజంలో గుర్తింపు

**ఘట్‌కేసర్, జూన్22, ప్రభాతవార్త:**

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు సహకారం అందిస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మర్రిపల్లిగూడలోని ఎఎన్ క్రికెట్ మైదానంలో వారు క్రికెట్ బ్యాటింగ్ చేసి ఎంపీఎల్ సీజన్ 5ని ప్రారంభించారు. క్రికెట్ జట్ల క్రీడాకారులను పరిచాయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్‌ను ఆరంభించారు. మాజీ ఎంపిపి–వైఎస్ రెడ్డి ట్రస్టు చైర్మన్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి తన ట్రస్ట్ ద్వారా క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యత కల్గిన యువత ఎంతో మంది ఉన్నారని వారిని ప్రోత్సహించడం ద్వారా ఉన్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లలో గెలుపు ఓటమిలు కాకుండా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తినిప్రదర్శించాలనివారు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుప్లొ మల్లేశ్, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ వార్డుసభ్యులు కొరుబోతు నాగరాజు, వివి.వెంకటనారాయణ, సాయికుమార్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, చిలుగూరి లక్ష్మయ్య, మడ్డి రవిగౌడ్, అశోక్, నిర్వహకులు పాల్గొన్నారు.



పోటీలలో డ్రెస్ అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనియాదవ్

## నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంట్లవెల్లి మాజీ సర్పంచ్ బాదేపల్లి సిద్దార్థ తల్లి నర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నేతలు ఇబ్రహీం, కర్రోళ్ల సురేందర్, జాంగారి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, కరుణాకర్, నేతలు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లింగారం యాదయ్య, నాగి సాయిలు, సింగపాగ జంగయ్య, డాక్టర్ బుచ్చన్న, అర్జున్ లక్ష్మణ్, కొప్పునూరి ప్రవీణ్, కావలి జగన్, జాంగారి జంగయ్య, జేఏసీ నేతలు జనార్దన్, అర్జునప్ప, టెలిఫోనన వెంకటయ్య, గొర్ల రాము, కాశన్న, రంగయ్య, చంద్రయ్య, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ బోర్డు సభ్యుడు సదాశివరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప, వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూరు బసవేశ్వర్, వ్యాపారవేత్త దండు వాసు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, జాంగారి రవి, మార్గం రాజేష్, రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**రంగారెడ్డి అర్బన్, జూన్22, ప్రభాతవార్త:**–రంగారెడ్డి జిల్లా యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001–2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి పూనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాతకూడా తనకుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు. తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడం లో ముందుటామని తెలిపారు. ఈసందర్భంగాకుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ను తోకముడిచేలా చేసిన ఘనత మన సైనిక దళాలదే

### టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త**

భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై చేసిన దాడులపై ప్రజలందరూ గర్వించారనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని తిరిగి తన స్వగృహానికి చేరుకున్న సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైనికుడుగా క్రియాశీలక పాత్ర పోషినందుకు అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్, వారి కుటుంబ సభ్యులను అభినదించి సన్మానించారు.

ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాపోలు శ్రీనివాస్ భాగ్య దంపతుల ప్రధమ పుత్రుడు సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ సైన్యంలో పని చేస్తూ భారత వాయుసేనలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా సార్జెంట్ రాపోలు సుఖదేవ్ శరణ్ ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొని 140 కోట్ల భారతీయుల కోసం చేసిన పోరాటంలో తన ధైర్య సాహసాలను మరవలేమని అన్నారు. ఉగ్రవాదులను ప్రేరిపిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైనికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, సిందూర్ సైన్యానికి సెల్యూట్ అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రవి గౌడ్, మధుమోహన్, హేమంత్, మధుమోహన్, జిల్లా శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, సోను, సత్తి గౌడ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆర్ఎం సురేష్, మనోజ్, రవి ముదిరాజ్, అనిల్, సత్య పాల్, తుకారం, రవి పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులో వంద మొక్కలు నాటాలి


: సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూతులో వంద మొక్కలు నాటాల్సిందిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పర్యావరణ నియోజకవర్గ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందరన రెడ్డి, ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ కక్కునూరి వెంకటేష్ గుప్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల పిలుపు మేరకు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులో వంద మొక్కలు నాటే కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలింగ్ బూతులలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ బూతులలో వంద మొక్కలు నాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, శ్యామ్ సుందర్ రెడ్డి, అనిల్‌కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణం..!

### ఆదివాసీ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ప్రధానంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కారణమని షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకుడు, ఆదివాసీ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘు నాయక్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటగిరి ఫోన్ చేసి విచారణకు హాజరుకావాలని తెలిపినట్లు రఘు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రఘు నాయక్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఫోన్ ట్యాప్ చేయడం దారుణమైన చర్య అని, దీనికి పాల్పడినవాళ్లు సిగ్గుతో తల దించుకోవాలని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగ్ కారణంగా తెలుస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఫోన్‌తో పాటు గల్లీ లీడర్ ఫోన్ వరకు అనేక మంది జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు, వ్యాపారస్తుల ఫోన్లు ట్యాపింగ్ చేశారని, ఇందులో భాగంగానే తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. 2022 నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లుగా ఆరోపణలు చేశారు. సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నేతల పేర్లు జాబితాలో ఉన్నాయని, ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదని విచారం వ్యక్తం చేశారు.

## ఆదరణ ఫౌండేషన్, రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త :**

సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ ౖ కమలాకర్‌లో అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ మణికుమార్, దయాకర్, మణి, ప్రశాంతి, ప్రిన్సి, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాత్మక చిత్రకళ బియాండ్ ది బ్రష్ చిత్రకళా ప్రదర్శన

### సాంస్కృతికశాఖ సంచాలకుడు

### డా. మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, జూన్ 22 ప్రభాతవార్త :**

చిత్రకళ అనేది కళాకారుడి ప్రతిభకు అద్దంపట్టే దర్పణమని, విషయంపట్ల పరిజ్ఞానం పట్టుకు నిదర్శనమన్న తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ కళాత్మక చిత్రకళ బియాండ్ ది బ్రష్ అని, సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యేరీతిలో కళాకారుడు అందించిన చిత్రరూప ప్రతిరూపమని ఆయన విశదీకరించారు.

ఈమేరకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, పికాస్సో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో బియాండ్ ది బ్రష్ పేరున నేటి నుండి 3రోజులపాటు రవీంద్రభారతిలో ఉదయం 11నుండి రాత్రి 7గంటల వరకు తెరచివుంచే చిత్రకళ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పికాస్సో సంస్థ వ్యవస్థాపక సంచాలకుడు బైరు రమేష్, బి.ఎస్.రాములు, కె.రజనీప్రియ, శ్రీదేవి, ఎం.వి.రమణారెడ్డి, అయినపూడి శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్ చిత్రకళాకారులు ఎం.పూజామాధురి, శివ, పద్మావతి, రమ్య తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు.

చిత్రలేఖనం అద్భుతమైన కళ అన్నారు.

ఈ సందర్భంగా బైరు రమేష్ మాట్లాడుతూ తమ ఎంతోమంది ఔత్సాహిక విద్యార్థులకు చిత్రకళలో సంపూర్ణ శిక్షణ ఇవ్వడం జరుగుతూనే ఉందని, ఇప్పటికే అనేక చిత్రకళా ప్రదర్శనలు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. 3రోజులపాటు జరిగే ఈ బియాండ్ ది బ్రష్ చిత్రకళ ప్రదర్శనకు పెద్దయెత్తున చిత్రకళ అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆస్వాదించి, కళాకారులను ప్రోత్సహించడంతోపాటు ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

## అల్పాహార విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్22 :** షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఆదివారం న్యాసిటీ కాలనీలోని కరుణాకర్ గృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎమ్మెల్యే శంకర్‌తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, గిరిజన నేత రఘు నాయక్, సీనియర్ జర్నలిస్టు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అగ్గనూరు బస్వం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ప్రవీణ్, అశోక్, డాక్టర్ రమేష్ బండారిలు పాల్గొన్నారు. అల్పాహార విందు అనంతరం ఎమ్మెల్యే శంకర్ ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు తన కుటుంబ సభ్యుల లాంటివారని అన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభం..

**నిజాంపేట్, జూన్ 22, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్లు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో ఆదివారం కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కాలనీలలో పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, కొలన్ లక్ష్మారెడ్డి, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, రామచంద్రనాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వరరావు, ప్రేమ్ కుమార్, బిక్కన్ షా, శ్రీనివాసరాజు (మీసాల రాజు), సత్తిరెడ్డి, మోరంపూడి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, హరిబాబు, రఘు, రమా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుల చేరిక

**జీడిమెట్ల, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ యువకులు బి .శేఖర్, బి రాజు వారి మిత్రుబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, ఎక్స్‌వార్డుమెంబర్ శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు ఎండి.లాయక్, గణేష్, బి. శివ, జాకీర్, మైనారిటీ అధ్యక్షులు షఫీ, కె .యెల్ల రెడ్డి, అజయ్, గఫ్ఫార్, ఫారిన్ ఖాన్, ఎండీ అసిఫ్, మహేందర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**జీడిమెట్ల, జూన్ 22, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వేముల సాయికుమార్ రెడ్డికి రూ.60,000, కర్ణాకమనికి రూ.34,000, లలిత భాటికు రూ.44,000, సుభాద్రకు రూ.60,000, ముత్యాపాగ కవితకు రూ.40,000 సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ఆఫ్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రూ.15 లక్షలు నకిలీ కరెన్సీ పట్టివేత..

**కొంపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :** నిందితుడి అరెస్ట్, రిమాండ్ 15 లక్షల విలువైన నకిలీ కరెన్సీ చలామణికి ప్రయత్నించిన వ్యక్తిని బాచుపల్లి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని నకిలీ కరెన్సీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రతిపత్తి ప్రేమ్చంద్ అనే వ్యక్తికి మహారాష్ట్రలోని పూణేకు చెందిన రాకేష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. నకిలీ కరెన్సీ నోట్లను పంపిణీ చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించే పద్ధతి గురించి రాకేష్ ప్రేమ్‌చంద్‌కు వివరించాడు. రాకేష్ సూచనల మేరకు ప్రేమ్‌చంద్ నకిలీ కరెన్సీని కమిషన్ కోసం హైదరాబాదులోని వ్యక్తులకు సరఫరా చేయడానికి అంగీకరించాడు. దీంతో శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు నిజాంపేట గ్రామంలోని ఆర్చ్ సమీపంలో ప్రేమ్‌చంద్ 500 విలువ కలిగిన 15 లక్షల నకిలీ కరెన్సీ నోట్లను డెలివరీ చేయడానికి సిద్ధమవుతుండగా బాచుపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద గల 15 లక్షల విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నుండి రెడ్మి ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ప్రత్తిపాటి ప్రేమ్‌చంద్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా న్యాయమూర్తి నిందితుడిని జుడిషియల్ కస్టడీకి తరలించమని ఆదేశాలిచ్చారు. విశ్వాసనీయ సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి నకిలీ నోట్ల చలామణిని అడ్డుకొని నిందితుడిని అరెస్టు చేసినందుకు బాలానగర్‌డిసిపికే.సురేష్ కుమార్ ఐపిఎస్ అభినందించారు. పోలీసులను సమన్వయపరిచి సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నందుకు కూకట్పల్లి ఏసీబీ రవికిరణ్ రెడ్డిని, బాచుపల్లి సీఐ ఉపేంద్రరావును, ఎస్సై కేశ్రీనివాసును, అతనిటీంనుడిసిపి అభినందించారు.

## గోశాల సందర్శించిన సత్యం ట్రస్ట్ నిర్వాహకులు...

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 22, ప్రభాతవార్త :**

శంషాబాద్ ఎయిర్పోర్ట్ దగ్గరలో ఉన్న, గగన్ పాడులోని సత్యం శివం సుందరం గోషాలని, సత్యం చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారు సందర్శించారు. ఈ సందర్భంగా గోవులకు ఆహారమైన పచ్చ గడ్డి, చిట్టు, తౌడు, బెల్లం, పల్లీలు, అరటిపండ్లు, కూరగాయలు మొదలైనవి అన్ని, గోవులకు ఆహారంగా వాటిక అందించారు. ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి ఒక్కరూ, తమ హిందూ ధర్మంగా, ఇలాంటి సేవా కార్యక్రమంలలో పాలుపంచుకోవాలని, తన వంతు సహాయ, సహకారాలను అందించి, గోవులను, గోసంపదలను సంరక్షి ంచుకోవాలని తద్వారా తమ సంపూర్ణ అభిమానాన్ని చాటుకోవాలని తెలియజేశారు. అలాగే గోవుల అభివృద్ధికి తగిన తోడ్పాటు చేయాలని వేడుకుంటున్నానని అన్నారు. నా పిలుపుకి తక్షణంస్పందించి, విరాళాలు ఇచ్చిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ అమోంట్ అంతా సత్యం శివం సుందరం చారిటబుల్ ట్రస్ట్ కి డైరెక్ట్ గా వారి అకౌంట్లోనే పడేటట్లుగా చేశారు. వీరందరికీ ఆ గోమాతల్లి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలను, సుఖసంతోషాలను, సుఖశాంతులు విరివిగా ఇవ్వాలని, ఆగోవుపాదాలకునమస్కరించివేడుకుంటున్నానని అన్నారు ఆయనతోపాటు ట్రస్ట్ నిర్వాహకులు అరవింద్, రమాదేవి పాల్గొన్నారు.